నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023 | JOGULAMBA GADWALA | పేజీలు : 12 PAGES





కేటీదొడ్డి మండలం యర్సన్‌దొడ్డిలో ఎమ్మెల్యే బండ్ల ప్రసంగం వింటున్న ప్రజలు

గట్టు: ప్రచార రథంపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల

# అప్పుడెట్లుండె.. ఇప్పుడెట్లుంది?

12

- నాటి పరిస్థితులను బేరీజు వేసుకోండి
- కాంగ్రెస్ వస్తే రాబంధుల రాజ్యమే..
- ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యం
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- గట్టు, కేటీదొడ్డి మండలాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం
- ఘనస్వాగతం పలికిన ప్రజలు

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగిసింది. బుధవారం నాటికి 31 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 173 మంది బరిలో నిలిచారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 32 మంది, నాగర్‌కర్నూల్‌లో అత్యధికంగా 77 మంది, నారాయణపేటలో 18 మంది, జోగుళాంబ గద్వాలలో 33 మంది, వనపర్తి జిల్లాలో 13 మంది పోటీలో మిగిలారు. కల్వకుర్తి స్థానం నుంచి అత్యధికంగా 24 మంది పోటీలో ఉండగా.. పేట నుంచి ఏడుగురు మాత్రమే ఉన్నారు. ప్రక్రియ సజావుగా ముగిసిందని ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రకటించారు. ఐదు చోట్ల త్రిముఖ, ఏడు చోట్ల ముఖాముఖి పోరు కొనసాగనున్నది. మహబూబ్‌నగర్, కల్వకుర్తి, నారాయణపేట, మక్తల్ , కొల్లాపూర్ సెగ్మెంట్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య ట్రయాలింగ్ పోటీ ఉండనుండగా.. మిగతా ఏడు నియోజకవర్గాల్లో నువ్వా.. నేనా అన్న రీతిలో ఉండనున్నది. అయితే ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కారు స్పీడ్‌ను అందుకోలేక మిగతా పార్టీలు వెనుకబడిపోయాయి. *- మహబూబ్‌నగర్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

| నియోజకవర్గం | బరిలో ఉన్న అభ్యర్థులు |
|---|---|
| మహబూబ్‌నగర్ | 15 |
| జడ్చర్ల | 15 |
| దేవరకద్ర | 12 |
| నాగర్‌కర్నూల్ | 15 |
| కల్వకుర్తి | 24 |
| అచ్చంపేట | 14 |
| కొల్లాపూర్ | 14 |
| నారాయణపేట | 07 |
| మక్తల్ | 11 |
| గద్వాల | 20 |
| అలంపూర్ | 13 |
| వనపర్తి | 13 |
| ***మొత్తం*** | ***173*** |



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గద్వాల కలెక్టర్ క్రాంతి

- ముగిసిన నామినేషన్ల పర్వం
- 31 మంది అభ్యర్థుల ఉపసంహరణ
- 12 నియోజకవర్గాల్లో పోటాపోటీ
- కాంగ్రెస్, బీజేపీకి రెబల్స్ బెడద

# 173 మంది రేసులో..

9

- ఐదు చోట్ల త్రిముఖ పోరు
- ఏడు చోట్ల ముఖాముఖి
- ఇండిపెండెంట్ అభ్యర్థులను పట్టించుకోలే..
- జడ్చర్ల బరిలో ట్రాన్స్‌జెండర్
- ఇక ప్రచారంపై అభ్యర్థుల దృష్టి



- పండుటాకులు, ఒంటరి మహిళలకు చేయూత
- జిల్లాలో 72,702 మంది లబ్ధిదారులు
- ప్రతి నెలా పింఛన్లకు రూ.16.60 కోట్లు
- బ్యాంకులు, పోస్టాఫీసుల్లో నగదు పంపిణీ
- ఖాతాల్లేని వారికి వేలిముద్ర, సంతకంతో..
- బీఆర్ఎస్‌కు జై కొడుతున్న పింఛన్‌దారులు

వివరాలు 5లో..



# ఆసరా ఆనందం

ఆసరా పింఛన్లతో లబ్ధిదారులు ఆనందంగా జీవిస్తున్నారు. వృద్ధులు, ఒంటరి మహిళలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేయూతనిస్తున్నది. ఉమ్మడి రాష్ట్ర పాలనలో నాటి ప్రభుత్వాలు రూ.200, రూ.500 అందించినా ఖర్చులకు సరిపోక నానా పాట్లు పడేవారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం వీరికి అండగా నిలిచింది. 2019 జూన్ నుంచి అర్హులకు రూ.2,016, దివ్యాంగులకు రూ.3,016 అందించగా.. ఇటీవల రూ.4,016కు పెంచింది. సర్కారు సాయంతో వారంతా ధైర్యంగా బతుకుతున్నారు. మా బాగోగులు చూసిన సీఎం కేసీఆర్‌కే మా మద్దతు అంటూ జై కొడుతున్నారు. – గద్వాల, నవంబర్ 14

# అభివృద్ధికి అండగా నిలవాలి

- కేసీఆర్ పాలనలోనే పల్లె, పట్నంలో ప్రగతి
- బోయలకు అండగా బీఆర్ఎస్ సర్కారు
- సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు
- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి
- మన బాగుకోసం గులాబీ పార్టీకి ఓటెయ్యాలి
- అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

12

వడ్డేపల్లి మండలం తనగలలో ప్రచార రథం పైనుంచి ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చల్లా, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

